


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :113 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ బుధవారం 18 ఫిబ్రవరి 2026


2

### కమల్ హాసన్ ఎంఎన్ఎం పార్టీకి
## టార్చ్‌లైట్ గుర్తు

బ్యాటరీ టార్చ్‌లైట్ గుర్తును కేటాయిస్తూ ఈసీ నోటిఫికేషన్
పుదుచ్చేరి ఎన్నికల్లో టార్చ్‌లైట్ గుర్తుతో పోటీ
తమిళనాడు ఎన్నికల కోసం ఇంతకుముందే టార్చ్‌లైట్ గుర్తు కేటాయింపు

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి భారీ షాక్ ఇచ్చిన సుప్రీం

-ఓఎంసీ కేసులో విచారణకు గ్రీన్ సిగ్నల్!
-డిశ్చార్జ్ పిటిషన్‌ను తోసిపుచ్చిన కోర్టు
-పొరపాటును సవరిస్తున్నామంటూ కోర్టు వ్యాఖ్య

2


## ‘ఐబొమ్మ‘ రవికి బెయిల్ మంజూరు...

ఐబొమ్మ పైరసీ కేసులో ప్రధాన నిందితుడు రవికి బెయిల్-షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసిన నాంపల్లి కోర్టు
పాస్‌పోర్ట్ స్వాధీనం చేయాలని, దేశం విడవొద్దని ఆదేశం-ఇంటర్నెట్ వినియోగించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరి
గతంలో రవి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన కోర్టులు


2

## వైసీపీ నేతల్లారా... సిగ్గుపడండి!:

### మండలిలో అచ్చెన్నాయుడు ఫైర్

లడ్డూ కల్తీని నాటి టీటీడీ ఛైర్మనే ఒప్పుకున్నారన్న అచ్చెన్న
వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేస్తున్నారని విమర్శ
హెరిటేజ్‌పై ఆరోపణలకు దమ్ముంటే సభలో ఆధారాలు చూపాలని సవాల్
జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోవడాన్ని ప్రశ్నించిన మంత్రి
తప్పు చేసిన వారు శిక్ష అనుభవిస్తారని హెచ్చరిక


2

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటాం

### -: అయ్యన్నపాత్రుడు

వైసీపీ వాళ్లు గుంతలు తవ్వే రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు
సభకు రాకుండా జీతభత్యాలు తీసుకోవడం సరికాదని వ్యాఖ్య

2


### అందువల్లే డాక్టర్లకు అంత
## గౌరవం లభిస్తోంది:

మంగళగిరి ఎయిమ్స్ స్నాతకోత్సవం-వైద్యులకు దిశానిర్దేశం చేసిన మంత్రి లోకేశ్
వైద్య విద్య పూర్తికావడం నిరంతర అభ్యాసానికి లైసెన్స్ లాంటిదని వ్యాఖ్య
సాంకేతికత సాయం చేసినా, వైద్యుడి స్పర్శలోని స్వస్థత శక్తికి సాటిలేదన్న మంత్రి


2

సంపద లేదా హోదా వల్ల కాకుండా, జీవితానికి మరణానికి మధ్య నిలబడి ప్రాణదాతలుగా సేవలందించడం వల్లే వైద్యులకు సమాజంలో అత్యున్నత గౌరవం లభిస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. లాభాపేక్షతో కాకుండా మానవత్వంతో సేవలందించాలని, రోగుల నమ్మకాన్ని కూడా తమ విధి నిర్వహణలో భాగంగా మార్చుకోవాలని ఆయన యువ వైద్యులకు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో జరిగిన స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

### చదువుతో పాటు ఆటలు,యోగా
## తప్పనిసరి చేయాలి

- ప్రైవేట్ విద్యార్థుల కోసం ‘కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్’ ప్రతిపాదన
-ప్రభుత్వ పాఠశాలల మైదానాలను రుసుముతో వాడుకునే అవకాశం
-విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి, శారీరక ఆరోగ్యాన్ని పెంచడమే లక్ష్యం
-ఫిట్‌నెస్‌లో మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆదర్శమన్న నాగబాబు


2

## డిజిటల్ అటెండెన్స్ శాసనమండలిలో ఎందుకు లేదు?: బొత్స సత్యనారాయణ

శాసనసభలో డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ వ్యవస్థను శాసనమండలిలో ఎందుకు అమలు చేయడం లేదని వైసీపీ సభ్యుడు బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ... ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో పందికొవ్వు, జంతువుల కొవ్వు కలిపారని ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవాలు తేలాలని సుప్రీంకోర్టు సిట్ నియమించిందని చెప్పారు. దర్యాప్తులో కొన్ని ఆశ్చర్యకర విషయాలు, ప్రజలు జీర్ణించుకోలేని నిజాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. టాయిలెట్లలో వాడే కెమికల్స్ లడ్డూలో కలిపారని సీఎం మాట్లాడటం దురదృష్టకరమని, చంద్రబాబు అధికార దాహంతో ఏ స్థాయికైనా వెళతారని బొత్స విమర్శించారు. చంద్రబాబు దోపిడీపై ఎంతవరకైనా పోరాడతామని స్పష్టం చేశా



### పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై
## రేవంత్ సమీక్ష

కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశం
అడ్వర్టైజింగ్ బోర్డుల నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

2


# చదువుతో పాటు ఆటలు, యోగా తప్పనిసరి చేయాలి

విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించి, వారిని శారీరకంగా దృఢంగా తీర్చిదిద్దేందుకు విద్యా వ్యవస్థలో కీలక మార్పులు తీసుకురావాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కోన నాగబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల కోసం 'కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్ (సీజీపీఎస్)' అనే వినూత్న విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. ఆటస్థలాలు లేక నాలుగు గోడల మధ్యే చదువుకు అంకితమవుతున్న విద్యార్థుల శ్రేయస్సు కోసం ఈ చర్యలు అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, "పిల్లల్లో ఉండే అపారమైన శక్తిని సరైన మార్గంలోకి మళ్లిస్తే వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. వారంలో కనీసం మూడు రోజులైనా వారికి ఫిజికల్ ఫిట్‌నెస్, ఆటలు, ఇతర సహ పాఠ్యాంశ కార్యకలాపాల్లో శిక్షణ ఇవ్వాలి. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. దీనివల్ల మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒత్తిడి తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన విషాద సంఘటనలు కూడా ఉన్నాయి. ఆటలు ఆడటం వలన ఈ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.

చాలా ప్రైవేట్ విద్యాసంస్థలకు సొంతంగా ఆటస్థలాలు లేవని, ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం విశాలమైన మైదానాలు అందుబాటులో ఉన్నాయని నాగబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో "కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్"ను అమలు చేయాలని సూచించారు. ఈ విధానం ద్వారా జిల్లా పరిషత్, మునిసిపల్, కార్పొరేషన్ పాఠశాలల్లోని మైదానాలను ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు కూడా ఉపయోగించుకోవచ్చని వివరించారు. దీనికోసం ప్రైవేట్ యాజమాన్యాల నుంచి కనీస రుసుము వసూలు చేయాలని, ఆ మొత్తాన్ని సంబంధిత ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియామకం, మైదానాల నిర్వహణకు వినియోగించాలని సూచించారు. దీనివల్ల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల మధ్య సత్సంబంధాలు, అవగాహన కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

శారీరక దృఢత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లను ఆయన ఆదర్శంగా చూపారు. "70 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఎంతో చురుకుగా ఉన్నారు. ప్రతిరోజూ యోగా చేస్తూ ఉత్సాహంగా పరిపాలన సాగిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తూనే మార్షల్ ఆర్ట్స్ సాధన కొనసాగిస్తున్నారు. ఇటీవల 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే అంతర్జాతీయ బిరుదు కూడా పొందారు" అని నాగబాబు ప్రశంసించారు.

"ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువత ఈ దేశానికి కావాలి" అన్న స్వామి వివేకానంద మాటలను ఉటంకిస్తూ, మన విద్యార్థులను కేవలం పుస్తకాల పురుగులుగా కాకుండా శారీరకంగా, మానసికంగా బలమైన యువతగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. చదువుతో పాటు ఫిజికల్ ఫిట్‌నెస్, మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్, యోగా వంటివి పాఠ్యాంశాల్లో భాగం చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లను సభ ద్వారా కోరుతున్నానని చెబుతూ నాగబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

# అందువల్లే డాక్టర్లకు అంత గౌరవం లభిస్తోంది:

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ప్రతి ఆసుపత్రి ఆవరణలో ఆందోళన, భయం, బాధ ఉంటాయి. అత్యవసర వార్డులోకి వచ్చే రోగి మీ కళ్లలోకి ఎంతో ఆర్తిగా చూస్తాడు. వారు మీ నుంచి కేవలం మందులనే కాదు, నమ్మకాన్ని, భరోసాను ఆశిస్తారు. మీరు ఇచ్చేది కేవలం ప్రిస్క్రిప్షన్ కాదు, వారిలో చిగురింపజేసే ఆశ. కోవిడ్-19 సమయంలో ప్రపంచమంతా ఇళ్లకే పరిమితమైతే, ప్రాణాలను పణంగా పెట్టి వైద్యులు సేవలందించారు. అందుకే సమాజం మిమ్మల్ని దేవుడి తర్వాత అంతటి వారిగా చూస్తుంది" అని అన్నారు.

దినదినాభివృద్ధి చెందిన మంగళగిరి ఎయిమ్స్

ఈ స్నాతకోత్సవం కేవలం ఒక వేడుక కాదని, విద్యార్థులుగా ప్రవేశించి జీవన సంరక్షకులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న పరివర్తన అని లోకేశ్ అభివర్ణించారు.

"ప్రాంతీయ అసమతుల్యతలను సరిదిద్దే జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా ఎయిమ్స్ భావించబడుతోంది. 2015లో అతి సామాన్యంగా ప్రారంభమైన మంగళగిరి ఎయిమ్స్, నేడు అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, సూపర్ స్పెషాలిటీ కోర్సులతో 1,300 మందికి పైగా విద్యార్థులతో ఒక సమగ్ర సంస్థగా ఎదిగింది. కొన్ని పడకల నుంచి నేడు దాదాపు 650 పడకలకు విస్తరించింది. ఓపెన్-హార్ట్ సర్జరీలు, కిడ్నీ మార్పిడి, రోబోటిక్ మోకాళ్ల మార్పిడి వంటి అధునాతన సేవలను అందిస్తోంది. ఈ సంస్థ బోధన, పరిశోధన, రోగి సంరక్షణ అనే మూడు స్తంభాలపై నిలిచి ఉంది. వీటికి 'నమ్మకం' అనే నాలుగో స్తంభాన్ని కూడా మీరు జోడించాలి" అని ఆయన సూచించారు.

ఇప్పటివరకు 45 లక్షలకు పైగా ల్యాబ్, డయాగ్నస్టిక్ సేవలు అందించడం సంస్థ విస్తరిస్తున్న ఆశలకు ప్రతీక అని కొనియాడారు.

మీరే ఈ దేశపు నిజమైన హీరోలు

యువ వైద్యులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "మీరే ఈ దేశపు నిజమైన హీరోలు. సాంకేతికత ఎంత మారినా, కృత్రిమ మేధస్సు (ఏఐ) మీ నైపుణ్యానికి సహాయపడినా.. వైద్యుడి స్పర్శలోని స్వస్థత శక్తికి సాటిలేదు. ఒక్కోసారి మందుల కన్నా మీరిచ్చే భరోసాయే రోగాన్ని నయం చేస్తుంది. డబ్బు చెల్లించలేని రోగిని ఎలా చూస్తారు, నిరక్షరాస్యులకు ఎలా వివరిస్తారనే దానిపై మీ మానవత్వం ఆధారపడి ఉంటుంది" అని అన్నారు. వైద్యులకు వినయం గొప్ప లక్షణమని, గిరిజన ప్రాంతాలను సందర్శించి అక్కడి ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.

నైతికతను ఎన్నడూ మరువద్దు

"మీరు అందుకున్న పట్టా వైద్య విద్య పూర్తి చేసిన సర్టిఫికేట్ మాత్రమే కాదు, నిరంతరం నేర్చుకోవడానికి పొందిన లైసెన్స్. డాక్టర్ నేర్చుకోవడం ఆపివేసిన క్షణమే, రోగులు ఇబ్బంది పడతారు. లాభాపేక్షతో మందులు సూచించవద్దు, సౌకర్యం కోసం రాజీ పడవద్దు. మీ వృత్తి మీ హృదయంలోని మానవత్వాన్ని ప్రతిబింబించాలి. ఓటమిని విజయానికి సోపానంగా భావించి, కష్టాలను అధిగమించాలి. తెల్ల కోటు ధరించినప్పుడు దాని గౌరవాన్ని నిలబెడుతూ, రోగులపై ప్రేమతో ముందుకు సాగండి" అని మంత్రి లోకేశ్ ఉద్బోధించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య, రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, మంగళగిరి ఎయిమ్స్ అధ్యక్షుడు మేజర్ జనరల్ డాక్టర్ తపన్ కుమార్ సాహా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అంతం శాంత సింగ్, అధ్యాపకులు, పట్టభద్రులైన వైద్యులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై రేవంత్ సమీక్ష

తెలంగాణలో పురపాలక శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

సచివాలయంలో ఈరోజు నిర్వహించిన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ...

"కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలి. పారిశుద్ధ్యం, రోడ్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులను సస్పెండ్ చేస్తాను" అని హెచ్చరించారు.

నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ఒక రోజు శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట్ల పీపీపీ విధానంలో స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని చెప్పారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని... ప్రభుత్వ కార్యక్రమాలకు 10 శాతం బోర్డులు కేటాయించాలని అన్నారు. అనధికార బోర్డులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని సూచించారు. అన్ని పార్కుల వివరాలు సేకరించాలన్నారు.

# కేతకి ఆలయానికి పోటెత్తిన భక్తజనం





ఝురాసంగం) (

ఝురాసంగం:దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.కేతకి ఆలయానికి భక్తజనం పోటెత్తి తరలి రావడంతో కేతకి ఆలయ పరిసరలు శివనామ స్మరణతో మార్మోమోగాయి.మంగళవారం తెల్లవారుజామున అగ్నిగుండం,స్వామి వారికి అభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన,రుద్ర సహకార హోమం,పూర్ణాహుతి సాయంత్రం శ్రీ పార్వతి సమ్మెత సంగమేశ్వర వారి కళ్యాణోత్సవం రాత్రి 10-30 గంటలకు స్వామివారి విమాన రథోత్సవం పల్లకి సేవ తదిత కార్యక్రమాలు నిర్వహించారు. కేతకి బ్రహ్మోత్సవాలను మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన భక్తులు తరలివచ్చారు.వేలాది మంది భక్తులు స్వామివారి సన్నిధిలో మొక్కులు తీర్చుకున్నారు.కేతకి ఆలయ ఆవరణలో తెల్లవారుజామున అగ్నిగుండాలు ఏర్పాటు చేశారు.భక్తులు ఓం నమశివాయ నామస్మరణలతో అగ్నిగుండంలో నుండి నడిచారు.ఈ అగ్నిగుండంలో నుండి నడిచేందుకు భారీ సంఖ్యలో భక్తులు అగ్నిగుండాల చుట్టూ గుంపులు గుంపులుగా చేరుకొని తిలకించారు.మహోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ సి.ఎఫ్.వో (జాతర పర్యవేక్షకులు) శివరాజ్,



రంగారావు,సారా శీనివాసరావు పూర్తి సౌకర్యాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినోద బాల్ రాజ్,గ్రామ పెద్దలు, పాలక మండలి సభ్యులు,ఆలయ అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ శ్రీలక్ష్మికి భారీ షాక్ ఇచ్చిన సుప్రీం

ఓబుళాపురం మైనింగ్ కంపెనీ(ఓఎంసీ) అక్రమ మైనింగ్ కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసు నుంచి తనను విముక్తి చేయాలని ఆమె దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ, విచారణను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది.

సీబీఐ కీలక వాదనలు

ఈ కేసులో శ్రీలక్ష్మి పాత్రపై సీబీఐ కోర్టులో బలమైన వాదనలు వినిపించింది. మైనింగ్ నిబంధనల్లోని 'క్యాప్టివ్ మైనింగ్' అనే పదాన్ని ఉద్దేశపూర్వకంగా తొలగించి, అక్రమాలకు దారులు తెరిచారని సీబీఐ ఆరోపించింది. ఈ అక్రమ వ్యవహారంలో శ్రీలక్ష్మి కీలక పాత్ర పోషించారని, ఆ సమయంలోనే ఆమె మరిది భారీగా అక్రమాస్తులు కూడబెట్టుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది.

పొరపాటును సవరిస్తున్నాం..

ఈ కేసును విచారించిన జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "గతంలో ఈ కేసును వేరే కేసుగా భావించి పొరపాటున స్టే ఇచ్చాము. ఇప్పుడు ఆ పొరపాటును సవరిస్తున్నాము. నిందితులు ఆ స్టేను ఇప్పటివరకు ఎంజాయ్ చేశారు" అని ధర్మాసనం పేర్కొంది. దీంతో, శ్రీలక్ష్మి ఇప్పుడు తప్పనిసరిగా కోర్టు విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని న్యాయ వర్గాలు చెబుతున్నాయి.

## కమల్ హాసన్ ఎంఎన్ఎం పార్టీకి

# టార్చ్‌లైట్ గుర్తు

ప్రముఖ సినీ నటుడు కమల్ హాసన్ పార్టీ 'మక్కల్ నీది మయ్యం' (ఎంఎన్ఎం) రాబోయే పుదుచ్చేరి ఎన్నికల్లో పోటీ చేయడం కోసం భారత ఎన్నికల సంఘం బ్యాటరీ టార్చ్‌లైట్ గుర్తును కేటాయించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీ టార్చ్‌లైట్ గుర్తుతో బరిలోకి దిగనుంది.తమకు టార్చ్‌లైట్ గుర్తు వచ్చిందని, ఈ గుర్తుపై పుదుచ్చేరిలో పోటీ చేస్తామని పార్టీ ఎంఎన్ఎం పార్టీ మీడియా విభాగం ప్రకటించింది. తమిళనాడులో జరగనున్న ఎన్నికల కోసం ఇంతకుముందే టార్చ్‌లైట్ గుర్తును ఎన్నికల సంఘం కేటాయించింది.ఈ ఏడాది శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుర్తింపుపొందని రాజకీయ పార్టీలు గుర్తు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల కమిషన్ ఇటీవల కోరిన విషయం తెలిసిందే. దీనితో ఢిల్లీలోని ప్రధాన ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఎంఎన్ఎం పార్టీ పది చిహ్నాలు ఉన్న జాబితాను అందించి, వాటిలో ఒకదానిని కేటాయించాలని కోరింది.

# వైసీపీ నేతల్లారా... సిగ్గుపడండి!:

తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో వైసీపీ నేతలపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ.. లడ్డూలో కల్తీ జరిగిందని నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డే స్వయంగా ఒప్పుకున్నాక కూడా, వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేయడం దుర్మార్గమని మండిపడ్డారు."తప్పు ఒప్పుకున్నాక కూడా బుకాయిస్తారా? వైసీపీ నేతల్లారా సిగ్గుపడండి" అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసి, పవిత్ర ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైసీపీకి ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో జగన్ తిరుమల పర్యటనను మంత్రి గుర్తుచేశారు. హిందూ సంప్రదాయాల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ ఎందుకు భయపడ్డారని ప్రశ్నించారు.అంతేకాకుండా, హెరిటేజ్ సంస్థపై అడ్డగోలు ఆరోపణలు చేయడం మానుకోవాలని, దమ్ముంటే కనీసం ఒక్క ఆధారమైనా చూపాలని వైసీపీకి సవాల్ విసిరారు. వ్యవస్థలను భ్రష్టు పట్టించి, హిందూ ధర్మంపై దాడులకు పాల్పడిన ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సత్యం గెలిచి తీరుతుందని, తప్పు చేసిన వారు తప్పకుండా శిక్ష అనుభవిస్తారని ఆయన స్పష్టం చేశారు.

# 'ఐబొమ్మ' రవికి బెయిల్ మంజూరు...

సినిమా పైరసీ కేసులో సంచలనం సృష్టించిన 'ఐబొమ్మ' వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమంది రవికి ఎట్టకేలకు ఊరట లభించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అతనికి హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది నవంబర్‌లో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రవిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.దక్షిణ భారత సినిమాలు, ఓటీటీ కంటెంట్‌ను అక్రమంగా అప్‌లోడ్ చేస్తూ సినీ పరిశ్రమకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించాడనే ఆరోపణలతో రవిపై ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో అరెస్టయిన నాటి నుంచి రవి జైల్లోనే ఉన్నాడు. గతంలో అతని బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు, హైకోర్టు తిరస్కరించాయి. తాజాగా మరోసారి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, కఠిన షరతులతో బెయిల్‌కు అంగీకరించింది.

కోర్టు విధించిన షరతులు పాస్‌పోర్ట్‌ను కోర్టుకు సరెండర్ చేయాలి. ప్రతిరోజూ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసుల ముందు హాజరు కావాలి. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదు. ఇంటర్నెట్ వినియోగించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.

ఈ నిబంధనలకు కట్టుబడి ఉండాలన్న ఆదేశాలతో రవి జైలు నుంచి బయటకు వచ్చేందుకు మార్గం సుగమమైంది. ఐబొమ్మ సైట్ వల్ల కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే పైరసీకి గురవుతుండటంతో చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోయింది. ఈ నేపథ్యంలో రవికి బెయిల్ లభించడం కేసులో కీలక పరిణామంగా మారింది

# అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటాం:

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు గంట ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడుతూ... సాఫ్ట్ వేర్ సమస్యే దీనికి కారణమని చెప్పారు. టెక్నికల్ సమస్య వచ్చినప్పుడు ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. వైసీపీ వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారని... గతంలో ఫేస్ టు ఫేస్ రాజకీయాలు ఉండేవని... ఇప్పుడు వైసీపీ వాళ్లు వెనక నుంచి గుంతలు తవ్వే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

సభకు హాజరుకాని వైసీపీ సభ్యుల గురించి మాట్లాడుతూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత విధులను సక్రమంగా నిర్వహించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలని అన్నారు. సభకు రాకుండా జీతభత్యాలు తీసుకోవడం సరికాదని చెప్పారు. విధులకు హాజరుకాని ఉద్యోగులకు జీతం కట్ చేస్తారని... ఆ నిబంధన ఎమ్మెల్యేలకు ఎందుకు వర్తించదని ప్రశ్నించారు. చాలా దేశాల్లో రీకాల్ విధానం ఉందని... మనది ప్రజాస్వామ్య దేశం కావడంతో ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు.

డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తోందని స్పీకర్ తెలిపారు. సభ్యులు అసెంబ్లీకి రావడమే కాదు... సభలో ఎన్ని గంటలు, నిమిషాలు కూర్చున్నారో కూడా ఈ వ్యవస్థ ద్వారా నమోదవుతోందని తెలిపారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరుని యధావిధిగా కొనసాగించాలి

## -అఖిల భారత రైతు కూలీ సంఘండిమాండ్



విజేత జీలుగుమిల్లి
ఈరోజు జీలుగుమిల్లి మండలం బొత్తప్పగూడెం గ్రామంలో ఏ ఐ కె ఎమ్ ఎస్ ఆధ్వర్యంలో ఈ. భూషణం అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్ముల సురేష్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీజీ కి గుర్తింపుగా పేర్కొనబడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును రద్దు చేస్తూ ప్రస్తుత నరేంద్ర మోడీ ప్రభుత్వం జి రామ్ జి పథకం పేరు ను అమలు చేయాలని చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. జాతీయ ఉద్యమ నాయకుల పేరును పక్కనపెట్టి మతోన్మాద విధానాలతో జి రామ్ జి ఉపాధి హామీ పథకం పేరు పెట్టడం సరైనది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం పేరు మార్చే గొప్పలు చెప్పుకోవడమే తప్ప కూలీ దినాలు పెంచడం తప్ప కూలీ పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. గతంలో ఇస్తున్న వేతనంలో 40 రూపాయలు తగ్గించి ఇవ్వడం సరైనది కాదని విమర్శించారు. అంతేకాకుండా గతంలో కేంద్ర ప్రభుత్వం మాత్రమే కూలీ వేతనం ఇచ్చేది. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటా కేటాయించి కూలీ వేతనం ఇవ్వడం దుర్మార్గం అన్నారు. గ్రామీణ ఉపాధి నిధులను 90 శాతం వ్యవసాయ కార్మికులకు, 10 శాతం మాత్రమే మెటీరియల్ వర్క్ కు కేటాయించాలి. ఎట్టి పరిస్థితుల్లో యంత్రాలను ఉపయోగించరాదని చట్టంలో ఉందన్నారు. నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 శాతం ఉన్న మెటీరియల్ కాంపోనెంట్ ను 40 శాతానికి పెంచి యంత్రాలను ప్రవేశపెట్టి కాంట్రాక్టర్లకు రాజకీయ నాయకులకు కోట్ల రూపాయలను దోచుకోవడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. కావున గతంలో మాదిరిగానే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కారం రాఘవ, తగరం బాబురావు, కట్టం నాగేశ్వరరావు, బన్నే వినోద్, మాట్లాడారు. కురం భీమన్న, తగరం సత్తిబాబు, షేక్ నాగూర్, జొన్నకూటి దుర్గారావు, బోడిక సుబ్బు, డోలా నరసరావు, తగరం అనీలు, కురం నరసింహారావు బాబన్న

మరియు ప్రజలు పాల్గొన్నారు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ

# జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## -ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపు

విజేత జీలుగుమిల్లి
రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో విలేకరులతో మాట్లాడారు.

ఇటీవలే పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించి, తొలి సభ్యత్వాన్ని స్వయంగా స్వీకరించడం గర్వకారణమన్నారు. పార్టీ అభివృద్ధి, బలోపేతం లక్ష్యంగా ప్రతి కార్యకర్త, అభిమాని ముందుకు రావాలని ఆయన కోరారు.

**క్రియాశీలక సభ్యత్వం భరోసా & భద్రత**

పార్టీలో కట్టుబడి పనిచేస్తూ ఏదైనా అనుకోని ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించిన పక్షంలో, పార్టీ తరఫున రూ.5 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం రూ.500 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకోవచ్చని చెప్పారు. గతంలో సభ్యత్వం తీసుకున్న వారు కూడా రీన్యువల్ చేసుకోవాలని సూచించారు.

మూడు విభాగాలుగా సభ్యత్వ ప్రక్రియ

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మూడు విభాగాలుగా రూపొందించినట్లు తెలిపారు.

**1. ఉద్యమి:**

పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేందుకు ముందుకొచ్చి సభ్యత్వం స్వీకరించే వారు.

**2. సాధక్:**

పార్టీ పోరాటానికి బలం చేకూర్చేలా కొత్తవారిని ప్రేరేపించి, నవతరాన్ని పార్టీలోకి ఆహ్వానిస్తూ సభ్యత్వాలు నమోదు చేయించేవారు.

**3. ప్రదాత:**

పార్టీకి ఆర్థిక, సాంకేతిక లేదా మేధోపరమైన సహకారం అందిస్తూ పరోక్షంగా బలోపేతానికి కృషి చేసే వారు.

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలు సామాజిక న్యాయం, పారదర్శక పాలన, యువతకు అవకాశాల కల్పనపై నిలబడి ఉన్నాయని



అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించి రాష్ట్రంలో జనసేనను మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల ప్రెసిడెంట్ తోట రవి, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, నూకల శ్రీనివాస్, శివకుమార్, వంశీ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

# నిస్వార్థ సేవకు నీరాజనం ‘ప్రదాత‘గా చరణ్ తేజ

## ప్రకటించిన జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విజేత చిలకలూరిపేట మంగళగిరి జనసేన కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాల కంటే సామాజిక బాధ్యతకు, నిస్వార్థ సేవకు పెద్దపీట వేశారు. చిలకలూరిపేట యువ నాయకుడు చరణ్ తేజ విద్యార్థుల కోసం సాగిస్తున్న కృషిని ఆయన కొనియాడారు.

‘ప్రదాత‘ – ఆ బిరుదు వెనుక ఉన్న అంతరార్థం

సాధారణంగా రాజకీయాల్లో పదవులు, హోదాలు సహజం. కానీ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చరణ్ తేజను ‘ప్రదాత‘ అని సంబోధించడం వెనుక లోతైన కారణం ఉంది. ఏ ప్రతిఫలం ఆశించకుండా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న చరణ్ తేజ తీరును ఈ పదం ప్రతిబింబిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

“స్వార్థం లేని సేవ ఎప్పుడూ గుర్తింపు పొందుతుంది. విద్యార్థుల కోసం చరణ్ తేజ పడుతున్న తపన, ఆయన నిస్వార్థ గుణం చూశాక ‘ప్రదాత‘ అనే పదం ఆయనకు సరిగ్గా సరిపోతుందని భావిస్తున్నాను.“ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి– పవన్ కళ్యాణ్

విద్యార్థుల పట్ల అంకితభావం

చరణ్ తేజ కేవలం రాజకీయ నాయకుడిగా కాకుండా, విద్యార్థుల కష్టనష్టాలను తెలిసిన వ్యక్తిగా వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నారు. ముఖ్యంగా విద్యాపరమైన అవసరాల కోసం, వసతుల కల్పన కోసం ఆయన చేస్తున్న కృషిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్షలో ప్రస్తావించారు.

యువతలో ఇటువంటి సేవా గుణం ఉండటం పార్టీకే కాక సమాజానికి కూడా గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు.

యువ నాయకత్వానికి స్ఫూర్తి

మహాశివరాత్రి వంటి పవిత్ర దినాన ఒక యువ నాయకుడికి ఇంతటి గౌరవం దక్కడం జనసేన పార్టీలోని ఇతర యువ కార్యకర్తలకు ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చింది. పదవుల కోసం పాకులాడకుండా, ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటే గుర్తింపు ఆటోమేటిక్‌గా వస్తుందని చరణ్ తేజ ఉదాహరణ ద్వారా నిరూపితమైంది. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న పవన్ కళ్యాణ్ , చరణ్ తేజ వంటి యువకులను ప్రోత్సహించడం ద్వారా భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ‘ప్రదాత‘ గా చరణ్ తేజ చేసిన సేవలు చిలకలూరిపేట నియోజకవర్గంలో మరిన్ని సామాజిక మార్పులకు నాంది పలకాలని పార్టీ వర్గాలు ఆకాంక్షిస్తున్నాయి.





# రాజకీయాలకు అతీతంగా పోరాటం చేయాలి

**- గుర్ల ప్రాజెక్టు ను కాపాడాలి- విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల నేతలు డిమాండ్**
**- నిర్లక్ష్యపు బాటలో ప్రభుత్వాలు - సాగునీటి కోసం గత పాతికేళ్లుగా రైతులునిరీక్షణ**
**-ప్రాజెక్టు భూమిని కబ్జాదారుల నుండి కాపాడుకోవాలి**

అక్షర విజేత మెంటాడ: గత పాతికేళ్లుగా గుర్ల ప్రాజెక్టు సాగునీరు కోసం రైతులు ఎదురుచూస్తున్నా ప్రభుత్వాలు, అధికారులు పట్టించుకునే దాఖలాలు లేవని ప్రాజెక్టు పోరాట కమిటీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం మెంటాడలో ప్రజా సంఘాల నేతల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత తమదని వాగ్దానాలు చేసిన హామీలు మరిచిపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు గర్భంలో భూమిని కూడా కబ్జా చేసిన ఒక సంస్థ క్రయవిక్రయాల చేయడం విశేషం అని అన్నారు. ప్రాజెక్టు రెవిన్యూ పరంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి రెవిన్యూ పరిధిలో ఉంది. ఇరిగేషన్ పరంగా మెంటాడ మండలంలో ఉంది. గత రెండు నెలలుగా కబ్జాదారుల నుంచి ప్రాజెక్టు భూములను కాపాడాలని అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆక్రమణదారులపై చర్యలు చేపట్టలేదని, ప్రాజెక్టు మెయిన్ కట్ట కొండ వరకు పొడిగించాలని, అదనంగా నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. ఈ జలాశయం సరిహద్దులు నిర్ణయించి రక్షణ గోడ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేతలు రెడ్డి రాజప్పల నాయుడు, పూర్యాన అప్పలనాయుడు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర,జిల్లా కార్యదర్శులు గంద్రేటి అప్పలనాయుడు, రెడ్డి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు

# పాసింజర్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌గా దేవుడు శ్రీను ఏకగ్రీవ ఎన్నిక



విజేత జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లో ఘనంగా ఆటో యూనియన్ ఎన్నికలు నిర్వహణ శాంతియుత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుంది జీలుగుమిల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌గా దేవుడు శ్రీను, సెక్రటరీగా కేసుబోయిన సత్యనారాయణను ఎన్నుకోవవడం జరిగింది విజేతలకు ఆటో డ్రైవర్ల నుంచి శుభాకాంక్షలు వెల్లువ ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేస్తామని నూతన నాయకత్వం హామీఇవ్వడం జరిగింది యూనియన్ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని నూతన కమిటీ చెప్పడం జరిగింది.

# జాతీయ నులిపురుగు నిర్మూలనా దినోత్సవం



విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కాకినాడ జిల్లా ఎంపీపీ సంఘం అధ్యక్షుడు ఏలేశ్వరం మండలం ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) పిలుపునిచ్చారు.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఎంపీయూపీ మెయిన్ స్కూల్ విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ కార్యక్రమానికి ఎంపీపీ గొల్లపల్లి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ చూపున్నాడే భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అన్నారు. ఇంటిదగ్గర తల్లిదండ్రులు పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలన్నారు.అనంతరం జే.అన్నవరం ప్రాథమిక వైద్యులు బి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ మాత్రలను బాగా నమిలి మింగ్రాలన్నరు.విద్యార్థులు ఆహార పదార్థాలు తీసుకునే ముందు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుంకర సత్తిబాబు, శెట్టి చిన్న, అప్పారావు,ఎంపీడీవో రవికుమార్ వర్మ,ఎంఈఓ బి. అబ్బాయి, వైద్యులు భవ్య శ్రీ, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులున్నారు.

# దఅర్బన్ పిహెచ్సి పరిధిలో నులిపురుగు మాత్రలు పంపిణీ



విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : పట్టణంలోని అర్బన్ పీహెచ్సీ పరిధిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని అర్బన్ పిహెచ్సి ప్రధాన వైద్యురాలు ఎం సౌభాగ్య సరోజ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సౌభాగ్య సరోజ మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగు మాత్రలను మింగించడం జరిగిందన్నారు.1 సంవత్సరా0 నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న బాలబాలికలకు 43 కేంద్రాలలో 7253 మందికి ఆల్బెండజోల్ మాత్రలను వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది ద్వారా 98 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈరోజు మాత్రలు తీసుకొని పిల్లలకు ఈనెల 24వ తేదీన మింగించి నూరు శాతం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



# విద్యార్థుల ఎదుగుదలకు క్రీడలు దోహదపడతాయి

## - ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు



విజేత సాతులూరు

సాతులూరు గ్రామంలో ఉన్న ఈతరం హై స్కూల్ నందు గత మూడు రోజులుగా జరుగుతున్న క్రీడా పోటీలు నేడు ముగిశాయి ఫిబ్రవరి17.2026చివరి రోజు పోటీల ముగింపు వేడుకలకు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో అరవింద బాబు మాట్లాడారు. విద్యాభ్యాసం మెరుగుపరచడానికి, శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఉపయుక్తంగా ఉంటాయని ఆయన వివరించారు. క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనే వారు అన్ని విషయాల్లో చురుకుగా ఉంటారన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ప్రతి విద్యార్థి జీవితంలో భాగం కావాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు క్రీడలపై మొగ్గు చూపేలా సరైన అవగాహన కల్పించాలన్నారు. క్రీడల్లో పాల్గొనే వారికి పట్టుదల, ఏకాగ్రత, లక్ష్య సాధన, మానసిక ధైర్యం వంటి ఎన్నో మంచి లక్షణాలు సొంతమవుతాయని వివరించారు. తన స్వగ్రామైన సాతులూరులో 1300 పై చిలుకు విద్యార్థులు కలిగిన విద్యాసంస్థ ఉండడం ఎంతో గర్వకారణమని, 30 సంవత్సరాల నుండి విద్యాలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి పరిచి, మెరుగైన ఫలితాలు సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. పాఠశాల డైరెక్టర్లు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివ రామ కృష్ణ ప్రసాద్ (బాబు మాష్టారు) ల కృషి, పట్టుదల రాజీ లేనివని వారిని అభినందించారు. ఇదిలా ఉండగా మూడో రోజు క్రీడలను చిలకలూరిపేట గ్రామీణ సిఐ బి. సుబ్బనాయుడు ప్రారంభించారు. కొద్దిసేపు ప్రాంగణంలో గడిపి పలు క్రీడలను తిలకించారు. ఎమ్మెల్యే అరవింద బాబును, సిఐ సుబ్బనాయుడు లను పాఠశాల యాజమాన్యం దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివ రామ కృష్ణ ప్రసాద్ (బాబు మాష్టారు), అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలు అకస్మాత్తుగా తనిఖీ

## -తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి కె వాసుదేవరావు



గోపాలపురం, అక్షర విజేత :

తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి కె, వాసుదేవరావు మంగళవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేగులకుంట హాస్టల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను అకస్మాత్తుగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులు 100 రోజులు యాక్షన్ ప్లాన్ అమలు, ఇంటర్ విద్యార్థుల పరీక్షల ప్రిపరేషన్ వంటి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

# శ్రీ వాలీశ్వర స్వామి ఉత్సవాలలో భక్తులకు కోవా క్రిష్ణమూర్తి కుటుంబ సభ్యులు, స్నేహితులచే ప్రసాదాలు వితరణ

రామసముద్రం,ఫిబ్రవరి17, విజేత

అన్నమయ్య జిల్లా మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా రామసముద్రం మండలంలోని ఆర్. నడింపల్లి గ్రామపంచాయతీ, బల్లసముద్రం గ్రామ సమీపాన కొండ పై వెలసిన శ్రీ వాలీశ్వర స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి రథోత్సవం సందర్భంగా కాప్పలి గ్రామ పంచాయతీ, గజ్జలవారిపల్లి గ్రామానికి చెందిన కోవా క్రిష్ణమూర్తి కుటుంబ సభ్యులు, స్నేహితులు, చెంబకూరు గ్రామానికి చెందిన పాల శ్రీనివాసుల కుటుంబ సభ్యులు భక్తులకు ప్రసాదాలు,మజ్జిగను వితరణ చేశారు. అలాగే భక్తుల సౌకర్యార్థం వైద్యులచే వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కూడ తమ భక్తిని చాటుకున్నారు. అలాగే కమ్మవారి పల్లె గ్రామ సచివాలయం లో మహిళ పోలీస్ లలిత రాథోత్సవం ను తిలకించడానికి వచ్చే భక్తులకు మజ్జిగ పాకెట్ లను పంపిణీ చేశారు.



# అత్యంత వైభవంగా వాళీశ్వర స్వామి రథోత్సవం

రామసముద్రం పిబ్రవరి 17 విజేత

రామసముద్రం మండలంలోని ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీ బల్లసముద్రం గ్రామ సమీపంలో కొండ పై కొలు వైన వాళీశ్వర ఆలయం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల రథోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా సాగింది.వేలాది మంది భక్తులు మధ్య ఉత్సవ మూర్తులైన శివ పార్వతులు, మహా గణపతి ప్రత్యేక అలంకరణతో రథంపై ప్రతిష్టించి ఆలయం చుట్టూ ఘనంగా ఊరేగించారు అర్చకులు లోకనాధం దీక్షితులు, అర్చకబృందం వేదమంత్రోచ్చారణల మధ్య పూజాకార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్దలతో రధాన్ని లాగుతూ భక్తిని చాటుకున్నారు.ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి రథోత్సవానికి ముందుగా రధాంగపూజా,రధాంగహోమం,రధాంగాబలి నిర్వహించారు.రధాంగ బలి కార్యక్రమంలో వసంతంతో నింపిన గుమ్మడి కాయలు,



కొబ్బరికాయలు, కుంభం (అన్నం రాసులు )సాత్విక బలిగా సమర్పించారు.అనంతరం స్వామి అమ్మవార్లను రథంపై ఆశీనులు చేసి మంగళవాయిద్యాలు నడుమ రాథోత్సవం ప్రారంభించారు.రాథోత్సవాన్ని పురస్కరించుకొని రధాన్ని ప్రత్యేకంగా బెంగళూరు నుండి పలురకాల పుష్పాలు తెచ్చి శోభాయాణంగా తీర్చిదిద్దారు.రథం మరింత ఆకర్షనీయంగా కనివిందు చేసింది,ఈ సందర్భంగా మండల ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి రథోత్సవ ఏర్పాట్లను ప్రత్యక్షంగా సిబ్బంది తో కలిసి పరిశీలించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో



పనిచేశారు. భద్రత ఏర్పాట్లను ఎస్సై పర్యవేక్షిస్తూ భారీ పోలీస్ బందొబస్తే ఏర్పాటు చేశారు.రాథోత్సవానికి ఎలాంటి అవాంచినీయ సంఘటనలు జరగకుండా ఈ రథోత్సవం మండల ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగం, ఆలయ అర్చకులు సమన్వయంతో చేపట్టిన విస్తృత ఏర్పాట్లతో ఉత్సవం విజయవంతంగా ముగిసింది.రథోత్సవాన్ని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా దిగ్విజయంగా నిర్వహించిన ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ని ఆలయ అర్చకులు లోకనాధం దీక్షితులు శాలువ కప్పి పూలమాల వేసి వేద మంత్రాలతో ఆశీర్వాదములతో దీవించారు

# గుర్ల గెడ్డ రిజర్వాయర్‌కు మహర్దశ

## -రూ.17 కోట్లుతో ప్రతిపాదనలు పంపిన ఇరిగేషన్ అధికారులు- రిజర్వాయర్ ను పరిశీలించిన ఎస్ ఈ బృందం

## -నెరవేరనున్న మంత్రి సంధ్యారాణి హామీ -ప్రాజెక్ట్ స్థితిగతులు పరిశీలించాం: ఎస్ఈ అప్పల నాయుడు

అక్షర విజేత మెంటాడ,

మండలంలోని గుర్ల గెడ్డ మిని రిజర్వాయర్ కు ఎట్టకేలకు మంచిరోజులు రానున్నాయి. మంత్రి గుమ్మడి సంధ్యారాణి చొరవతో ఈ జలాశయం ఆయకట్టు రైతుల దశాబ్దాల ఎదురుచూపులు ఫలించనున్నాయి. ఈ రిజర్వాయర్ పూర్తికి 17కోట్ల రూపాయల నిధులు అవసరమని ఇరిగేషన్ అధికారులు గత ఏడాది సెప్టెంబర్ లో ప్రతిపాదనలు పంపారు.ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు మంగళవారం ఈ ప్రాజెక్టు స్థితిగతులను స్వయంగా పరిశీలించారు. దీంతో, అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మెంటాడ మండలం సహా అల్లూరి జిల్లా సరిహద్దునున్న పది గ్రామాలకు చెందిన సుమారు మూడువేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే సంకల్పంతో 2000 సంవత్సరంలో 430 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో దీనిపనులు ప్రారంభించారు.

. రిజర్వాయర్ నిమిత్తం 268 ఎకరాల భూమి అవసరమని గుర్తించారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి 138 ఎకరాలతోపాటు, రైతుల నుంచి మరో 130 ఎకరాలు సేకరించారు.

ప్రారంభంలో పనులు చురుగ్గానే జరిగినా, తర్వాత నిధులు సర్దుబాటులో తడబాటు కారణంగా పనులు ముందుకు సాగలేదు. కొన్నాళ్ళకు అర్ధాంతరంగా ఆగిపోయాయి. సర్ప్రస్ వాల్,కుడి ఎడమల కాలువల నిర్మాణం పూర్తిచేసుకున్నప్పటికీ, వాటిద్వారా ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందని పరిస్థితి. ఈ కారణంగా పూర్తిగా రిజర్వాయర్ ఆధారిత భూములు పూర్తిగా వర్షాధారమవడంతో ఏటా అరకొర సాగుతో చాలీచాలని పంటతో రైతులు నెట్టుకొస్తున్నారు.

ఈ రిజర్వాయర్ పూర్తిచేయాలని పలుమార్లు రైతులు స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నారు. వారిచ్చిన హామీలు రిజర్వాయర్లో కలిసిపోయాయి. వైసీపీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా రైతుభరోసా కేంద్రాలను ఇక్కడినుంచే వర్చువల్ గా ప్రారంభించిన నాటి ముఖ్యమంత్రి జగన్, ఈ రిజర్వాయర్ పూర్తిచేయిస్తానని బహిరంగ సభ సాక్షిగా ఇచ్చిన హామీకూడా గాలిలో కలిసిపోయింది. ఎమ్మెల్యేగా పీడిక రాజన్నదొర ఈ రిజర్వాయర్ ను ప్రతి ఎన్నికల ప్రచారంలో తురుపుముక్కగా వాడుకొని వదిలేశారు. ఉప ముఖ్యమంత్రి అయ్యాక కూడా దృష్టి పెట్టలేదు. ఫలితంగా, రైతుల్లో తీవ్ర నిరాశ ఆవరించింది.

ఇలాఉంటే, గుమ్మడి సంధ్యారాణి గతేడాది ఎన్నికల సమయంలో ఈ జలాశయం పూర్తికి స్పష్టమైన హామీ



ఇచ్చారు. మంత్రి అయ్యాక కూడా హామీని పునరుద్ఘాటించారు. రెణ్ణెళ్ల క్రితం ఈ మండల పర్యటన సందర్భంగా, గుర్లగెడ్డ రిజర్వాయర్ను తన హయాంలో పూర్తిచేయించే బాధ్యతను తాను తీసుకున్నానని, ఇది వీలైనంత త్వరలోనే జరుగుతుందని ప్రకటించారు. మంత్రిమాటపై నమ్మకం ఉన్నప్పటికీ, పాతికేళ్లుగా ఇటువంటి హామీలు వినీవినీ వేసారిన రైతుల్లో కొంత సందేహం ఉండేది.

మంగళవారం ఈ ప్రాజెక్ట్ స్థితిగతులు పరిశీలనకు జిల్లా ఇరిగేషన్ ఎస్ ఈ అప్పలనాయుడు బృందంపరిశీలించింది. త్వరలో మిని రిజర్వాయర్ పనులు ప్రారంభం అవుతాయని ఓ అధికారి సూచనప్రాయంగా చెప్పడంతో అన్నదాతల ఆనందానికి అవధుల్లేవు.

రిజర్వాయర్ పూర్తయితే మూడువేల ఎకరాలకు దశాబ్దాలుగా వెంటాడుతున్న సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనడంలో సందేహం లేదు.

లిరూ.17కోట్లుతో ప్రతిపాదనలు పంపించాము

గుర్ల గెడ్డ మిని రిజర్వాయర్ పూర్తికి రాష్ట్ర ప్రభుత్వంకు 17కోట్ల రూపాయల అవసరమని గత ఏడాది సెప్టెంబర్ లో ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఈ నేపథ్యంలో, ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిగతులు పరిశీలనకు వచ్చాం. నిధులు అందుబాటులోకి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించి నిర్దేశిత గడువులోగా పూర్తిచేస్తాం. ఈలోగా కొంత రిజర్వాయర్ భూమి ఆక్రమణకు గురయ్యింది. ఆక్రమణలు తొలిగిస్తాము.దీనివల్ల రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. పి అప్పలనాయుడు సూపరింటెంట్ ఇంజనీర్ జిల్లా ఇరిగేషన్ శాఖ



# లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం

వలేటివారిపాలెం రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆర్థిక సహకారం తో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం వలేటివారిపాలెం గ్రామములో జరిగినది ఈకార్యక్రమమును ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షులు గుత్తా మహేశ్వరరావు ప్రారంభించినారు ఈ సందర్భంగా జరిగినది సద స్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న పశు సంవర్ధక శాఖ కందుకూరు డివిజన్ ఉప సంచాలకులు డా జి శ్రీధరరావు గారు మాట్లాడుతూ సకాలములో దూడలకు, గేదలకు నులి పురుగుల మందులు, టీకాలు ముందస్తుగా వేసి పశు సంపదను కాపాడుకోవాలని తద్వారా పశు పోషకుల ఆదాయం పెరుగుతుంది తెలియజేసారు కందుకూరు సహయ సంచాలకులు డా జె చంద్ర మోహన్ మాట్లాడుతూ హరిత గోపాలం పథకం ద్వారా బహు వార్షిక పశు గ్రాసాలు ఉపాధి హామీ పథకం ద్వారా సాగుచేసుకోవచ్చు అని తెలియజేసారు

వలేటివారిపాలెం సహయ సంచాలకులు డా ఇ. చెన్నకేశవులు మాట్లాడుతూ లేగ దూడల సంరక్షణ మరియు దూడలకు జున్ను పాలు ప్రాముఖ్యత గురించి ఒక పాడి పశువులు ఇంట్లో ఉంటే ఒక ఎకరా తో సమానముగా ఆదాయం వస్తుంది అని తెలియజేసారు

. మండల పశు వైద్యులు డా యస్ సుధాకర్ మాట్లాడుతూ పాలలో వెన్న శాతం పెరుగుటకు చూసినలు సలహాలు తెలియజేసారు కార్యక్రమం లో చిన్న పవని పశు వైద్యులు డా బి సుబ్రహ్మణ్యం కోవూరు పశు వైద్యులు వై శ్రీకాంత్ మాజీ సొసైటీ ప్రెసిడెంట్ వలేటి నరసింహం మాజీ ఎంపీటీసీ సలహాదారులు వలేటి నరసింహం, డీలర్ కాకుమాని ఆంజనేయులు, నాయకులు వలేటి మధు అనంతరం దూడలు అందాల పోటీలలో గెలుపొందిన లేగ దూడల యజమానులకు బహుమతులతోపాటు మినరల్ బ్రిక్స్, నులి పురుగుల మందులు మరియు లివర్ టానిక్స్ అందజేయటం దాసరి సింహాద్రి మొదటి బహుమతి ఇవ్వటం జరినది కార్యక్రమం లో శ్రీలత లైవ్ స్టాక్ అసిస్టెంట్, పశు సహాయకులు కిరణ్, తిరుణ్, రమేష్,అశోక్,చౌడయ్య వెంకటరావు, మౌనిక, లీల మనోహర్ ప్రవీణ్ , వినోద్ చౌడయ్య, శరత్ పాల్గొన్నారు